GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

T MEDIA

మెయిన్ : సోమవారం- ఫిబ్రవరి 12-2024 పేజీలు : 3

## మేడారం జాతరకు ఏర్పాట్లు పూర్తి : మంత్రి సీతక్క

**టీ మీడియా, ఫిబ్రవరి 11,ములుగు :**



మేడారం జాతరకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. యాత్రికులు పెద్ద ఎత్తున తరలి వెచ్చే అవకాశం ఉన్నందున యాత్రికులకు అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు అధికారులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని పంచాయతీ రాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం మేడారం శ్రీ సమ్మక్క, సారలమ్మ వన దేవతలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తుందన్నారు. ఈ నెల 23 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అదే విధంగా గవర్నర్‌తో పాటు రాష్ట్రపతి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ కుంభమేళా..మేడారం మహా జాతరకు అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసినట్లు ఆమె వివరించారు. కాగా, ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు మేడారం జాతర జరుగనున్నది.

## గ్రీన్ ఫీల్డ్ హైవే పేరిట





# గట్టు గుటకాయ స్వాహా..!

- ఎత్తిపోతల కాల్వగట్టుపై యథేచ్ఛగా తవ్వకాలు
- కొండలు, గుట్టలు సైతం మాయం
- పట్టించుకోని అధికారులు
- స్థానిక అవసరాలకు తవ్వితే కేసులు
- లబోదిబోమంటున్న ప్రజలు

**టీ మీడియా, ఫిబ్రవరి 11,టి.నరసాపురం :**

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం పేరుతో ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలంలో ఎక్కడబడితే అక్కడ అడ్డూఅదుపు లేకుండా కాంట్రాక్టుదారులు యథేచ్ఛగా తవ్వకాలు సాగిస్తూ మట్టిని తరలిస్తున్నారు. హైవే రోడ్డు నిర్మాణం పేరుతో కొండలను పిండి చేస్తున్నారు. గుట్టలను తొలిచేస్తున్నారు. అవి చాలదన్నట్లు చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టిని ఏకంగా నెల రోజుల్లో మాయం చేశారు. ఇదేమని స్థానికులు అడిగితే అనుమతులున్నాయని చెబుతుండటం గమనార్హం. కాలువ గట్టు మట్టి తవ్వకం, తరలింపనకు అనుమతులు ఇస్తారా, ఇస్తే ఎవరిచ్చారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కొండలు, గుట్టలతోపాటు చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టి తవ్వకాలు చేయడం వల్ల స్థానిక అవసరాలకు రానున్న రోజుల్లో మట్టి దొరికే పరిస్థితి లేదని జనం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.మండలంలోని ముత్యాలమ్మపేట నుండి టి.నరసాపురం సమీపం నుండి బొర్రంపాలెం మీదుగా జంగారెడ్డిగూడెం మండలం పుట్లగట్లగూడెం వరకు గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.ఈ హైవే నిర్మాణానికి మట్టి తవ్వకాలకు జిల్లా అధికారులు అనుమతులు ఇచ్చారంటూ గ్రీన్‌ఫీల్డ్ హైవే కాంట్రాక్టర్లు జెసిబిలతో కొండలు, గుట్టలు, చెరువులు ఇలా ఒకటేమిటీ, ఎక్కబడితే అక్కడ తవ్వకాలు సాగించేశారు. ఇప్పుడు ఏకంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టి కూడా తవ్వేస్తున్నారు. దీంతో క్రమంగా గట్టు మాయమవుతోంది. ఇలా తవ్వకాలు చేస్తూ పోతే చివరకు గ్రామాల్లో ఇంటి అవసరాలకు మట్టి దొరికే అవకాశం ఉండదని పలువురు వాపోతున్నారు.స్థానికులు తవ్వితే కేసులు.. కాంట్రాక్టర్లకు అనుమతులు..!ప్రస్తుతం గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల కోసం తవ్వకాలు చేస్తున్న కొండలు గుట్టలు, చెరువుల్లో స్థానికులు ఇంటి అవసరాలకు పునాదిలోకి, స్థలం అభివృద్ధికి మట్టి తోలుకుంటే వారిపై అధి కారులు కేసులు పెట్టేవారని, ఇప్పుడు గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులకు అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం కాలువ గట్టు మట్టి కూడా తవ్వేస్తే ఎలాగని, దీనికి అనుమతులు ఎలా ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి మట్టి తవ్వకాలు నివారించాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా మట్టి దొరికే విధంగా చూడాలని, గ్రీన్ ఫీల్డ్ హైవేకు ఎక్కడో ఒకచోట మాత్రమే అనుమతులు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

## టీఎస్‌పీఎస్సీ గ్రూపు-4 ఫలితాల్లో సత్తాచాటిన ఆణిముత్యాలు..

### -మొదటి రెండు ర్యాంకులు విజేతలు శివకృష్ణ, తరుణ్‌రెడ్డి





**టి మీడియా, ఫిబ్రవరి 11,హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 9 గ్రూప్-4 ఫలితాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. గ్రూప్-4 కింద 8,180 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ వెలువడగా.. ఈ పోస్టులకు 7,26,837 మందితో కూడిన మెరిట్ జాబితాను టీఎస్సీయస్సీ విడుదల చేసింది. ధ్రువపత్రాల వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి వివరాలు త్వరలో వెల్లడిస్తామని టీఎస్‌పీఎస్సీ తెలిపింది. ఈ క్రమంలో అభ్యర్థుల మార్కులు, ర్యాంకుల వివరాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఫలితాల్లో కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్‌కు చెందిన శ్రీరాం శివకృష్ణ మొదటి ర్యాంక్ సాధించగా.. కొత్తకోటకు చెందిన సబిరెడ్డి తరుణ్‌రెడ్డి రెండో ర్యాంకు సాధించాడు.గ్రూప్-1 సాధనే నా లక్ష్యం..' ఫస్ట్ ర్యాంకర్ శ్రీరాం శివకృష్ణ టీఎస్‌పీఎస్సీ గ్రూప్-4 జనరల్ ర్యాంకు మెరిట్ జాబితాలో రాష్ట్ర స్థాయిలో కుమురం భీం జిల్లా ఆసిఫాబాద్‌కు చెందిన శ్రీరాం శివకృష్ణ మొదటి స్థానంలో నిలిచారు. శ్రీరాం సత్యనారాయణ-వాణిశ్రీ దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిలో శ్రీరాం శివకృష్ణ పెద్దవాడు. బాసర ట్రిపుల్ ఐటీలో ఈఈఈలో బీటెక్ పూర్తి చేసిన శ్రీరాం అనంతరం ఏడాదిపాటు ఇన్ఫోసిస్‌లో పనిచేశారు. ప్రభుత్వ కొలువు సాధించాలనే లక్ష్యంతో ఉద్యోగాన్ని వదిలేసి.. ఇంట్లో గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు. గతేడాది జరిగిన గ్రూప్-1 పరీక్షలో మెయిన్స్‌కు ఎంపికయ్యారు. కానీ పరీక్ష రద్దు అయ్యింది. అయినా నిరాశ చెందకుండా ఇతర పరీక్షలపై దృష్టి సారించారు. సింగరేణిలో ఉద్యోగాలకు నిర్వహించిన పరీక్షకు హాజరై రాష్ట్ర స్థాయిలో శ్రీరాం 12వ ర్యాంకు సాధించాడు. దీంతో కాసిపేట సింగరేణి గనిలో గత కొంత కాలంగా విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం చేస్తూనే గ్రూప్-4కు సిద్ధమై పరీక్ష రాశాడు. తాజాగా విడుదలైన గ్రూప్ 4 ఫలితాల్లో మొత్తం 300 మార్కులకుగాను 220.458 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచాడు. ఇంటర్ నెట్ ద్వారా యూట్యూబ్ వంటి పలు సామాజిక మాధ్యమాల్లో అవసరమైన సమాచారాన్ని సేకరించుకుంటూ పరీక్షలకు సిద్ధమయ్యానని శ్రీరాం చెబుతున్నాడు. గ్రూప్-1 సాధించాలనేదే తన లక్ష్యమని మీడియాకు తెలిపాడు.

**రెండో ర్యాంకు సాధించిన సబిరెడ్డి తరుణ్‌రెడ్డి విజయగాథ**

టీఎస్‌పీఎస్సీ గ్రూప్-4 ఫలితాల్లో కొత్తకోటకు చెందిన సబిరెడ్డి తరుణ్‌రెడ్డి రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంక్ సాధించాడు. మొత్తం 300 మార్కులకు గాను 219 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచాడు. గతేడాది ప్రకటించిన ఎస్సై ఫలితాల్లోనూ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకు సాధించి సత్తా చాటాడు. తరుణ్‌రెడ్డి తల్లిదండ్రులు నారాయణమ్మ, వెంకట్రెడ్డి. వీరి ప్రోత్సాహంతో ర్యాంకు సాధించినట్లు మీడియాకు చెప్పాడు. గ్రూపు-1 లక్ష్యంగా పరీక్షలకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని పోలీస్ అకాడమీలో తరుణ్‌రెడ్డి ఎస్సైగా శిక్షణ పొందుతున్నాడు.

### బడ్జెట్‌ను విమర్శించే

## వారంతా మూర్ఖులే

### మంత్రి కోమటి రెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 11, నల్లగొండ:**



రాష్ట్రంలో కృష్ణా జలాల జగడం ముదురుతోంది. కేఆర్ఎంబీకి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించడంలో మీరంటే.. మీరే కారణమంటూ అధికార కాంగ్రెస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో సవాళ్లు ప్రతిసవాళ్లు చేసుకుంటున్నారు. కృష్ణా జలాల పరిరక్షణ ధ్యేయంగా బీఆర్ఎస్ ఈ నెల 13న నల్లగొండలో భారీ బహిరంగ సభను నిర్వహిస్తోంది. ఛలో నల్లగొండ సభపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నల్లగొండకు తీరని అన్యాయం చేసి కేసీఆర్ నల్లగొండకు ఏ మొహంపెట్టుకొని వస్తున్నాడని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పిన తర్వాతే కేసీఆర్ నల్లగొండకు రావాలని ఆయన డిమాండ్ చేశారు.దక్షిణ తెలంగాణను ఎడారి చేసింది.. కేసీఆరేనని విమర్శించారు. కృష్ణా జలాలపై మాట్లాడే అర్హత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుకు లేదన్నారు. ఈ నెల 13న నల్లగొండ పట్టణ చౌరస్తాల్లో కూర్చీపై పింక్ టవల్ వేసి కేసీఆర్ బొమ్మ పెట్టి రైతులతో నిరసన చేస్తామని చెప్పారు. మునిగిపోయే ప్రాజెక్టులు కట్టి లక్షల కోట్లు దోచుకున్నారని, జగన్‌తో.. కేసీఆర్ కుమ్మక్కై కృష్ణా జలాలను ఏపికి ధారాదత్తం చేశారని విమర్శించారు. కృష్ణాజలాలపై కేసీఆర్ దొంగ దీక్షలు చేసి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారు. కృష్ణాజలాలపై మాట్లాడే నైతిక హక్కు కేసీఆర్, హరీష్ రావులకు లేదని మంత్రి కోమటిరెడ్డి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ బడ్జెట్‌ను విమర్శించే వారంతా మూర్ఖులేనని అన్నారు. బడ్జెట్‌ను విమర్శిస్తున్న కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను ప్రజలు అసహ్యించుకున్నారని అన్నారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో...

## రెండు స్థానాలలో సీపీఐ(ఎం) పోటీ

**టీ మీడియా, ఫిబ్రవరి 11,హైదరాబాద్:**



సీపీఐ(ఎం) రాష్ట్ర సెక్రటేరియట్, రాష్ట్రకమిటీ సమావేశాలు 9,10 తేదీలలో హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో జరిగాయి. పార్టీ పొలిట్‌బ్యురో సభ్యులు బివి రాఘవులు, విజయరాఘవన్ హాజరయ్యారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం రాజకీయ పరిస్థితి, లోక్‌సభ ఎన్నికలు, తదితర అంశాలను సమావేశం చర్చించింది. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాపిత సమ్మె, గ్రామీణబంద్‌కు మద్దతు ప్రకటించింది. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు కార్యకర్తలు కలషి చేయాలని, ప్రజలంతా పాల్గని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో ఇండ్లు, ఇండ్ల స్థలాల పోరాటం కొనసాగుతున్నది. ఈ పోరాటానికి పూర్తి మద్దతునిస్తూ, గుడిసెవాసులకు అండగా వుండాలని సమావేశం నిర్ణయించింది. ఈ పోరాటంలో పాల్గన్న వారిపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేనిపేదలకు వెంటనే కేటాయించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కార్మికుల కనీస వేతనాల సమస్య మీద కేంద్రీకరించాలని నిర్ణయించింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో రెండు స్థానాలలో పోటీ చేయాలని, స్థానిక జిల్లా కమిటీలతో చర్చించిన అనంతరం త్వరలో సీట్లను ఖరారు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.

### బీఆర్ఎస్‌కు షాక్..

## కాంగ్రెస్‌లోకి మాజీ మేయర్

**టీ మీడియా, ఫిబ్రవరి 11, హైదరాబాద్:**



బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్లు తగులుతున్నాయి. వరుసగా పలువురు కీలక నేతలు పార్టీని వీడి కాంగ్రెస్లో చేరుతున్నారు. ఇటీవలే మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి దంపతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విషయం తెలిసిందే. త్వరలోనే వారు హస్తం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు మహేందర్ రెడ్డి సతీమణి తెలిపారు. మరోవైపు జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ ఇటీవలే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇక తాజాగా జీహెచ్ఎంసీ మాజీ మేయర్ కూడా బీఆర్ఎస్ను వీడనున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ సమావేశమయ్యారు. ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో బొంతు రామ్మోహన్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరనున్నట్లు సమాచారం. ఆ విషయమై రేవంత్తో చర్చలు జరిపేందుకు ఆయన్ను కలిసినట్లు తెలుస్తోంది. అయితే బొంతు రామ్మోహన్ మల్కాజిగిరి ఎంపీ టికెట్ను ఆశిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకే సీఎంతో భేటీ అయినట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు



**టీ మీడియా ఫిబ్రవరి 11మంథని :** మల్హార్ రావు మండలములోని తాడిచేర్ల గ్రామములో పెం జెరువు వాగులో బొంతల రాజు ఇద్దరి కుమారులు అరుణ్ కుమార్ మరియు కార్తిక్ గార్లు ప్రమాదవ శత్తూ వాగులో పడిపోయి మృతి చెందాగా సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు అడిగి తెలుసుకున్న దుద్దిల్ల శ్రీను బాబు ఇద్దరి చిన్నారులు వాగులో పడి మృతిచెందాడం బాధాకరమని శ్రీను బాబు అన్నారు అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించరు వాగు దగ్గరికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడిన దుద్దిల్ల శ్రీను బాబు మృతదేహాలను అంబులెన్స్ లో దగ్గర ఉండి ఎక్కించి ,పోస్టుమార్టం త్వరగా పూర్తి చేయాలని అధికారులతో మాట్లాడి దుద్దిళ్ల శ్రీను బాబు

## కుప్పకూలిన హెలికాప్టర్..బ్యాంక్ సీఈవో సహా ఆరుగురి మృతి

**టీ మీడియా, ఫిబ్రవరి 11, హైదరాబాద్ :**




అమెరికాలోని కాలిఫోర్నియా - నెవడా సరిహద్దుల్లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన అతిపెద్ద బ్యాంక్ సీఈవో సహా ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. 'యాక్సెస్ బ్యాంక్' సీఈవో హెర్బర్ట్ విగ్వే తన భార్య, కుమారుడు మరికొందరితో కలిసి యూరోకాప్టర్ ఈసీ 130లో మోజువా ఎడారిపై ప్రయాణిస్తుండగా శాన్ బ్రెనార్డినో కౌంటీ వద్ద శుక్రవారం రాత్రి ఈ ప్రమాదం జరిగింది. దాదాపు 3,000 అడుగుల ఎత్తు నుంచి అది కుప్పకూలడంతో.. అందులో ఉన్నవారు ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. సమీపంలోని ఐ-15 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వారు ప్రమాదాన్ని గమనించి 911కు కాల్ చేశారు. ప్రమాదంపై ఎఫ్ఏఏ దర్యాప్తు చేపట్టింది. మృతుల్లో నైజీరియాకు చెందిన ఎన్‌జీఎక్స్ గ్రూపు మాజీ ఛైర్మన్ అబింబోలా, ఇద్దరు పైలట్లు కూడా ఉన్నారు. 'ఆఫ్రికా బ్యాంకింగ్ రంగానికి ఇది పెద్దషాక్' అని వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ జనరల్ ఎవాలా ఎక్స్‌లో పోస్టు చేశారు. హెర్బర్ట్ విగ్వే గతంలో గ్యారెంటీ ట్రస్ట్ బ్యాంక్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేశారు. నైజీరియా 'యాక్సెస్ బ్యాంక్' ఆఫ్రికాలోని పలు దేశాల్లో సేవలు అందిస్తోంది. ఇటీవలే అమెరికాలోని శాన్ డియాగో వద్ద ఓ సైనిక హెలికాప్టర్ కూలి ఐదుగురు మెరైన్‌కోర్ సిబ్బంది చనిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన చోటు చేసుకుంది.

### టిడిపి అధికారంలోకి వస్తే

## ఏటా డీఎస్సీ

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**టీ మీడియా, ఫిబ్రవరి 11, శ్రీకాకుళం :**



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ఆదివారం 'శంఖారావం' యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్థానిక సురంగిరాజా మైదానంలో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. ఉత్తరాంధ్ర అమ్మలాంటిదని.. అమ్మప్రేమకి ఎలా కండిషన్స్ ఉండవో.. ఇక్కడి ప్రజలూ అంతేనన్నారు. పౌరుషాలు, పోరాటాలకు మారుపేరు శ్రీకాకుళం జిల్లా. గరిమెళ్ల సత్యనారాయణ, గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు పుట్టి గడ్డ ఇది అన్నారు. ఇలాంటి ప్రాంతంలో 'శంఖారావం' యాత్ర ప్రారంభిస్తుండటం అదృష్టంగా భావిస్తున్నాన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిదే విజయమని.. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. 2019 ఎన్నికల ముందు 23 వేల పోస్టులతో డీఎస్సీ ఇస్తామని వైకాపా హామీ ఇచ్చిందని.. ఆ తర్వాత 18 వేల పోస్టులే ఉన్నాయన్నారు. స్కూల్ రేషనలైజేషన్ పేరుతో పోస్టులు తగ్గించారని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల ముందు నామమాత్రంగా 6 వేల పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చారని తెలిపారు. ఎన్టీఆర్, చంద్రబాబు డీఎస్సీ ద్వారా లక్షా 70వేల పోస్టులు భర్తీ చేశారని గుర్తు చేశారు. వచ్చేది మన ప్రభుత్వమే.. ప్రతి సంవత్సరం డీఎస్సీ నిర్వహిస్తామన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేసింది

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



**టీ మీడియా, ఫిబ్రవరి 11, హైదరాబాద్ :**
కాంగ్రెస్ పార్టీ అక్రమంగా తనపై కేసులు నమోదు చేసిందని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో మంచిర్యాల జిల్లా పోలీసులు సుమన్‌కు నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులు ఎదుర్కొని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేశామన్నారు. పోరాటాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త కాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చేదాకా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని చెప్పారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

## మృత్యుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్యాల లింగస్వామి తండ్రి చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఏఐసీసీ కార్యదర్శి పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి తనయుడు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి ఆదివారం చిట్యాల లింగస్వామిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఏం దేవన్న యాదవ్, జిల్లా మత్స్యకార ఉపాధ్యక్షులు నరేందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మున్నూరు జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎంపీ




**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలో చౌడేశ్వరి అమ్మవారి జాతర సందర్భంగా అమ్మవారిని మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి దర్శించుకున్నారని మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా రావుల మాట్లాడుతూ జాతర ఉత్సవాలు భక్తి భావాలతోపాటు ఐక్యత పెరుగుతుందని అన్నారు రావుల వెంట చైర్మన్ ఎద్దుల కరుణ, శ్రీ సాయినాథ్, వైస్ చైర్మన్ కర్రే స్వామి, బాలస్వామి, మాధవరెడ్డి అఖిల్ తదితరులు ఉన్నారు.

## నూతనంగా సీఐకి ఘన సన్మానం



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
పెబ్బేరు సబ్ ఇన్స్పెక్టర్గా బదిలీపై వచ్చిన హరి ప్రసాద్ రెడ్డి ని కొత్త సూగూరు గ్రామ తొలి సర్పంచ్ జూరం వెంకటేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో, సత్కరించి, స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మాజీ ముదిరాజు ప్రెసిడెంట్ బాలరాజు, తిరుమలేష్, దిగుళ్ల రాజు, జూరం రాజు, గొడుగు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం మండల కేంద్రంలో బాదం ఫంక్షన్ హాల్లో ఆదివారం ప్రశాంత్ గౌడ్ పెళ్లికి హాజరైన ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి ఆదిత్య రెడ్డి నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల కమిటీ అధ్యక్షుడు గంజాయి రమేష్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జయకర్, జిల్లా మత్స్యకార కమిటీ ఉపాధ్యక్షులు నరేందర్, జి మధు, ముజాహిద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దోలారోహణ నామకరణ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారెడ్డి, ఆదిత్య రెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
గోపాల్ పేట మండల కేంద్రము లో కళ్యాణ్ కర్ సురేష్ కుమారుడు వారి డోలారోహణ నామకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జిల్లెల్ల చిన్నారెడ్డి, ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి విచ్చేసినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్, గోపాల్ పేట మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రావు, గోపాల్ పేట మండల బీసి సెల్ అధ్యక్షుడు దేవరాజు యాదవ్, గోపాల్ పేట టౌన్ బీసీ సెల్ అధ్యక్షుడు బాలకృష్ణమనాయుడు, గోపాల్ పేట టౌన్ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, కళ్యాణ్ కార్ నరేష్, బంగారిగల్ల విష్ణు,రమేష్, లింగుస్వామి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో మరో ఉద్యమం చేస్తాం

- చలో నల్లగొండ టిపియుఎస్ జిల్లా కార్యదర్శి గాడిల నవీన్



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
కృష్ణానది జాలాలలో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టులను అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన చలో నల్గొండ కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డు పరిధిలోకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేక నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో నల్లగొండలో జరగబోయే భారీ బహిరంగ సభను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు తరలి వెళ్లి విజయవంతం చేయాలని కొత్తకోట బీఆర్ఎస్ పార్టీ టిపియుఎస్ జిల్లా కార్యదర్శి గాడిల నవీన్ పిలుపునిచ్చారు.

## మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా పల్లె క్రాంతి కుమార్



**టి మీడియా, ఫిబ్రవరి 11, హుజూర్ నగర్ :**
నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఐ ఎన్ టి యు సి జనరల్ సెక్రెటరీ, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎరగాని నాగన్న గౌడ్ చేతుల మీదుగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పల్లె క్రాంతి కుమార్ ను హుజూర్ నగర్ నియోజకవర్గ మున్సిపల్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ నియామకానికి సహకరించిన పెద్దలందరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులకు, నా తోటి కార్యకర్తలు అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ.. మున్సిపల్ ఔటోసోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ కి ఎల్లప్పుడూ అండదండగా ఉంటూ, న్యాయమైన డిమాండ్ల కొరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్లచెరువు మొక్కంటి, హుజూర్నగర్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము, హుజూర్నగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి కస్తాల రవి పాల్గొన్నారు.

## ఎల్ఓసి అందజేసిన మాజీ మంత్రి జిల్లెల చిన్నారెడ్డి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
బుద్ధారం గ్రామ వాస్తవ్యులు భారతి కి అనారోగ్య కారణంగా శస్త్రచికిత్స కొరకు డబ్బు ఇబ్బంది ఉండడంతో నాయకులు మాజీ మంత్రి పిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి దృష్టికి తీసుకరావటంతో వారు దగ్గరుండి ఎల్వోసి రెండు లక్షల ఏభై వేల రూపాయలు మంజూరు చేయించి వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమ్మర్ మియా, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, రోహిత్ కుమార్, చంద్రశేఖర్, నవీన్ యాదవ్, దిలీప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులపై పోలీసుల ఉక్కుపాదం..

- మంత్రి పొన్నం ప్రభాకర్




**టీ మీడియా, ఫిబ్రవరి 11,కరీంనగర్ :**
కరీంనగర్‌లో భూకబ్జాదారులపైనా పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. నెల రోజుల నుండి వరుసగా బీఆర్ఎస్?కి చెందిన నేతలు, కార్పొరేటర్లను అరెస్టు చేస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు కార్పొరేటర్?లు, ఒక కార్పొరేటర్ భర్తను అరెస్టు చేసి రిమాండ్?కి పంపారు. మరికొంత మంది కార్పొరేటర్?లకి నోటీసులు ఇచ్చి విచా రణ?కి రావాలంటూ పోలీసులు అదేశించారు. భూకబ్జాలపైన ప్రభుత్వం భరతం పడుతుందని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో భూ దందాలకు సంబంధించిన వ్యవహారంలో ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనే ఉంది. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఆరంభం కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా పోలీసులను ఆశ్రయించడం మొదలైంది. ప్రభుత్వ భూములతో పాటు ప్రైయివేట్ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్పెరుగుతుంది. కరీంనగర్?కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ తోట రాములు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనుచరుడిగా చెప్పుకున్న చీటి రామారావులను అరెస్ట్ చేసిన తరువాత భరోసాతో పోలీస్ స్టేషన్ మెట్లెక్కేవారి సంఖ్య పెరిగిపోతోంది. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఈఓడబ్లూ) పేరిట ప్రత్యేకంగా ఓ టీమ్ కూడా ఏర్పాటు చేశారు. బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఒక్కో కేసును దర్యాప్తు చేసే పనిలో నిమగ్నం అయింది కరీంనగర్ పోలీసు యంత్రాంగం. గత కొద్ది రోజుల నుండి అరెస్టుల పరంపర మొదలు పెట్టారు జిల్లా పోలీసులు. దీంతో బాధితులు కమిషనర్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. బాధితులు చెప్పిన వివరాలను విన్న సీపీ సంబంధిత పోలీసు స్టేషన్లకు విచారణకు ఆదేశిస్తున్నారు. కరీంనగర్ సమీపంలో ఉన్న బొమ్మకల్?లో ప్రభుత్వానికి చెందిన భూములు ఆక్రమించారు. చాలా ఏళ్లుగా పలువురు పోరాటం చేస్తున్నారు. అయినా అధికారుల నుంచి స్పందన రావడం లేదు.తాజాగా బొమ్మకల్ సర్పంచ్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్?పై బాధితులు కరీంనగర్ పోలీసు కమిషనర్?కు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ పదవి అడ్డు పెట్టుకుని నకిలీ పత్రాలు సృష్టించారని బాధితులు ఆరోపించారు. 30 మందికి పైగా బాధితులము పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశామని, రెవెన్యూ రికార్డులు కూడా తారుమారు చేశారని బాధితులు పురుమల్ల శ్రీనివాస్?పై ఫిర్యాదు చేశారు. శ్రీనివాస్?తో పాటు అతని అనుచరుల వల్ల తమకు ప్రాణహాని ఉందన్న బాధితులు గతంలో అతనిపై పీడీ యాక్టు పెట్టలేదని వివరించారు. కేవలం శ్రీనివాస్ కాదు చాలా మంది వీటిపై కన్ను వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నెంబర్?తో రిజిస్టర్ చేయించుకున్నారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రభుత్వ భూమి ఆక్రమించారాని గతంలో ఫిర్యాదు చేసారు. అదేవిధంగా రేకుర్తి, బ్యాంకు కాలనీ లో పలువురు భూములు ఆక్రమించారు. తీగలాగుంటపల్లిలో కూడా ల్యాండ్ మాఫియా రెచ్చిపోయింది. భూములు డబుల్ రిజిస్టర్ చేసినట్లుగా ఎక్కవగా బీఆర్ఎస్ నేతలపైనే ఫిర్యాదులు వస్తున్నాయి.

## భక్తరామదాసుధ్యాన మందిర నిర్మాణంపై జాప్యం

- నేటినుండి జయంతి ఉత్సవాలు




**టీ మీడియా, ఫిబ్రవరి 11,నేలకొండపల్లి :**
వాగ్గేయకారుడు, పరమ భక్తాగ్రేసరుడు రామదాసు. శ్రీ భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నిర్మాత భక్తరామదాసు (కంచర్ల గోపన్న) నేలకొండపల్లికి చెందిన వారు . రామదాసు ఉద్యోగం రీత్యా భద్రాచలం వెళ్లి ఆలయంను నిర్మించారు. ఆయన జయంతి ఉత్సవాలు ఈనెల 12.13.14 తేదీల్లో నెలకొండపల్లిలోని భక్త రామదాసు జ్ఞాన మందిరంలో నిర్వహించనున్నారు. ఎన్నో కష్టాలు అనుభవించి భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాన్ని నిర్మించిన కంచర్ల గోపన్నకు తగిన ఆదరణ లేకుండా పోయింది. ఆయన జన్మస్థలంలో జన్మస్థలంలో రామదాసు ధ్యాన మందిరానికి తగిన ప్రాధాన్యం లేక పోవడంతో విచారం వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు. ఆయన జయంతి ఉత్సవాలను భద్రాచలం దేవస్థానం వారు పట్టించుకోని ఘనంగా నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. నామ మాత్రంగా నిర్వహించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో ఉన్న భక్త రామదాసు ధ్యాన మందిరాన్ని భక్తుల విజ్ఞప్తి మేరకు 2000 సంవత్సరంలో భద్రాచలం దేవస్థానం వారు దత్తత చేసుకున్నారు. అప్పటి వరకు గ్రామస్తులే చందాలు వేసుకుని జయంతి, ఆరాధన ఉత్సవాలు జరిపేవారు. ఆ తర్వాత భద్రాచలం దేవస్థానం దత్తత తీసుకున్నారు. దీంతో మందిరం అభివృద్ధి జరుగుతుందని భక్తులు భావించారు. కానీ జయంతి ఉత్సవాలకు అరకొర నిధులు కేటాయించడంతో మళ్లీ గ్రామస్తులే చందాలు వేసుకుని రామదాసు జయంతి, ఆరాధనోత్సవాలను నిర్వహిస్తున్నారు. అధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నప్పటి నుంచి ప్రతి కార్యక్రమం నామ మాత్రంగా జరిపి దేవాదాయ అధికారులు చేతులు దులుపుకునేవారు. వాగ్గేయకారుల త్రయంలో ఒకరైన రామదాసు మందిరాన్ని అభివృద్ధి పరచాలని భక్తులతో పాటు ఈ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్ళు గా అధికారులతో పాటు ప్రభుత్వంకి మొర పెట్టుకున్నారు. అయినా ఎవరూ పట్టించుకోలేదని స్థానికులు చెపుతున్నారు.అంతేకాదు రామదాసు మందిరాన్ని పర్యటకంగా తీర్చిదిద్దుతామని పాలకులు చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత రామదాసు ధ్యాన మందిరం అభివృద్ధికి మూడు కోట్ల రూపాయలు వెచ్చించి పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభమై 5 సంవత్సరాలు కావస్తున్నా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. నిధులు విడుదల కావడం లేదంటూ కాంట్రాక్టర్ పనులను నత్తనడకన చేయిస్తున్నారు. జయంతి ఉత్సవాలకు మరో మూడు రోజులే సమయం ఉన్న ఇంతవరకు అధికారులు ఏర్పాట్లు చేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పట్టించుకొని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి రామదాసు ఖ్యాతిని దశదిశలా వ్యాపించే విధంగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఫలితాలు వెంటనే విడుదల చేయాలి

- స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ కు వినతిపత్రం అందజేసిన అభ్యర్థి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
నోటిఫికేషన్ నెం 39/2022 కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ కు వినతి పత్రం అందజేసిన అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి. యస్.ఎల్.పి.ఆర్.పి బోర్డు చే వెలువడిన నోటిఫికేషన్ 39 /2022 పై వనపర్తి నియోజకవర్గ కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్ కి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వం 2022 లో పి.టి.ఓ డ్రైవర్ ఆపరేటర్ల కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగష్టు లో ప్రిలిమినల్ రాత పరీక్ష నిర్వహించారు. జనవరి 4 తారీకు దేహదారుడ్య పరీక్షలు పూర్తి చేసుకొని అందులో క్వాలిఫై అయిన అభ్యర్థులను తుది రాత పరీక్ష కు ఎంపిక చేసిన బోర్డు.2023 ఎప్రిల్ లో తుది రాత పరీక్షలను నిర్వహించి%శీ%ది. కానీ ఇంత వారికి ఫలితాలు రావడం లేదు. ఈ ఫలితాల కోసం 1700 వందల అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా పి. టి. ఓ. డ్రైవర్స్ 100 మరియు ఫైర్ డ్రైవర్ ఆపరేటర్స్ 225 పోస్టులకు ఎదురు చూస్తున్నాం అని తెలిపారు. ఈ విషయం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సాగించాలని కొన్ని వందల మంది వారి కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి తెలిపారు.

## భద్రాచలం రాములవారిని దర్శించుకున్న వనపర్తి ఎమెల్యే

- మేఘారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి ఎమెల్యే మేఘారెడ్డి దంపతులు ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య దక్షిణ అయోధ్య భద్రాచలం పుణ్యక్షేత్రం రామాలయం నందు రాములవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి వెలుగు ప్రసాదించిన ఘనుడు ఎడిసన్



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా గోపాల్ పేట్ మండలం కేంద్రంగా కె ఎన్ ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కె ఎన్ ఆర్ నవోదయ సైనిక్ అకాడమీ, లలితా పబ్లిక్ స్కూల్ లో మానవ జాతిని ప్రభావితం చేసిన విద్యుత్ బల్బు, ఫోనోగ్రాఫ్ లాంటి అనేక ఉపకరణాలను రూపొందించిన గొప్ప శాస్త్రవేత్త, వెయ్యి కి పైగ పేటెంట్లకు హక్కులు కలిగిన మేధావి, మేధావి అంటే ఒక శాతం ప్రేరణ తొంబై తొమ్మిది శాతం విశ్వ ప్రయత్నం అని ఎలుగెత్తి చాటిన మహా మేధావి " థామస్ అల్వా ఎడిసన్ " జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పాఠశాల కరస్పాండెంట్ రాములమ్మ , ప్రిన్సిపాల్ రుక్మేందర్ పాఠశాల పరిసర ప్రాంతపు చిన్నారులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాగంగా చిన్నారులు ఆడియో విజువల్ ద్వారా ఎడిసన్ జీవిత చరిత్ర ను వీక్షించి జ్ఞానాన్ని పొంది, ఎడిసన్ జీవితం మనందరికీ ఆదర్శం అంటూ , విద్యుత్ బల్బు ను కనుగొన్నట్టి ఎడిసన్ ను చూడరా , ఆ వెలుగు కోసమే చీకటి బ్రతుకును ఆస్వాదించేరా, ప్రపంచానికి వెలుగు నిచ్చిన వైజ్ఞానికులరా అందుకోండి భారతీయుల పాదాభివందనం అంటూ పాటను పాడి తోటి విద్యార్థులలో చైతన్యం స్ఫూర్తి ఆశయం ఆదర్శం ఆలోచలను రేకెత్తించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మేందర్ మాట్లాడుతూ మేధావి అంటే ఒక శాతం ప్రేరణ, తొంబై తొమ్మిది శాతం పరిశ్రమ అనే నానుడికి నిలువెత్తు రూపం ఎడిసన్ మహాశయుడు, గ్రహాదిపతి సూర్యుడు, వెలుగు కు అధిపతి ఎడిసన్, టైప్ రైటర్, ఎలక్ట్రిక్ పెన్ , గ్రామ్ ఫోన్, మోషన్ పిక్చర్ కెమెరా, ఫోనోగ్రాఫ్ , టెలిగ్రాఫ్ లాంటి ఎన్నో పరికరల సృష్టికర్త, ప్రజలు మెన్లో పార్క్ మాంత్రికుడు అని పేరు తో పిలిచే వారని, వేలసార్లు ఓటమి నీ దిగమింగి ప్రపంచ దేశాలకు వెలుగు నింపిన మహా మేధావి ఎడిసన్ , ప్రపంచంలో ని చీకటిని పారద్రోలిన ఎలక్ట్రిక్ బల్బు సృష్టికర్త విశ్వానికే వెలుగు ప్రసాదించిన ఘనుడు ఎడిసన్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాములమ్మ , ప్రిన్సిపాల్ రుక్మేందర్ అత్యధిక సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా %డ%మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే యువకుడు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ కావడంతో 09 న చికిత్స అనంతరం హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మరణించాడు.ఈ సమాచారాన్ని తెలుసుకున్న వనపర్తి జిల్లా యువ నాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి దహన సంస్కరణ కొరకు 5,000/- రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆ కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాధించాలని భగవంతుని మనస్ఫూర్తిగా వేడుకోవడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న చిన్నారెడ్డి

**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**



పెబ్బేరు పట్టణ కేంద్రంలోని చాలా చారిత్రాత్మకమైన, ఆధ్యాత్మికమైన కష్టసుఖాలలో తోడుండే అమ్మగా పేరుగాంచిన శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారిని దర్శించుకొని ఆశీర్వాదం తీసుకున్న మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారపాకల వెంకట్రాములు యాదవ్, పాత పల్లి గ్రామ సర్పంచ్ రవీందర్ నాయుడు, పెబ్బేరు పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి,రాంపురం సహదేవుడు, ఈశ్వర్ రెడ్డి అయ్యవారిపల్లి వెంకటరత్నం నాయుడు, బీసీ సెల్ అధ్యక్షులు జన్నుపల్లి మహేశ్వర్ రెడ్డి, ఎస్టీ సెల్ రాజ్ నాయక్ గుమ్మడం కృష్ణయ్య, బున్యదిపురం నరేందర్, భారత్ చంద్ర, మెగా రెడ్డి,బలరాం నాయక్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మండల కో ఆర్డినేటర్ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యక్రమాలలో ప్రారంభోత్సావాలలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి, రావుల

**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
గౌరీదేవిపల్లీ నారాయణ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమములో నిరంజన్ రెడ్డి, రావుల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఆశీర్వాధించారు. కొడేరు.రఘు కుమార్తె వివాహానికి హాజరై వధువరులను నిరంజన్ రెడ్డి ఆశీర్వాధించారు. వజ్ర మోటార్స్ ప్రారంభించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాజ్రాల సాయిబాబా కుమారుడు దీక్షిత్ ఆహ్వానం మేరకు ఎలక్ట్రిక్ స్కూటర్ షో రూం ప్రారంభించారు. కాలుష్య నివారణ కోసం ఎలక్ట్రిక్ వాహనాలు దోహద పడతాయని ప్రోత్సహించాలని అన్నారు.నిరంజన్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, ఫజల్, కౌన్సిలర్ సమధ్, సయ్యద్. జిమీల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, వినోద్, వంశీ, శివ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు

- కేశంపేట గ్రామస్థులు



**టీ మీడియా, ఫిబ్రవరి 11, రేవల్లి:**
వనపర్తి జిల్లా, రేవల్లి మండలం, కేశంపేట గ్రామానికి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన 60 రోజులలోనే ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కేశంపేట గ్రామానికి 20 లక్షల సీసీ రోడ్డు కు నిధులను ఇచ్చినందుకు గాను కేశంపేట గ్రామస్థులు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి, ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ప్రభావతి సత్యాశీల రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం కేశంపేట గ్రామంలో ఎమ్మెల్యే ఇచ్చిన సీసీ రోడ్డు పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బదేపల్లీ సురేష్ గౌడ్, గ్రామ అధ్యక్షులు నాగి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగశేషి, వెంకటయ్య గౌడ్, నరసింహ, సత్యం, రాంబాబు, కుమార్, కృష్ణయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెకు పోదాం.. గావ్ చలో అభియాన్

**టీ మీడియా, ఫిబ్రవరి 11, చింతూరు :**
పల్లెకు పోదాం గాంచలో అభియాన్ ప్రోగ్రాం కింద చింతూరు మండలంలోని కారం గూడెంగ్రామంలో మండల అధ్యక్షుడు దాసరి వెంకట సూర్య రమణారెడ్డి (చిట్టిబాబు) పోలింగ్ బూత్ లోని(352, 353,) గృహాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మన సంకల్పం భారత్ అనే క్యాలెండర్ ని ఆవిష్కరించారు. భారతీయ జనతా పార్టీ. ఈరోజు దేశవ్యాప్తంగా 7లక్షల గ్రామాలకు ప్రధాని నరేంద్ర మోడి పాలన లో అభివృద్ధి, సంక్షేమ ప్రజలకు వివరిస్తూ వారికి పదకాలపై అవగాహన కల్పిస్తూ.. అయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డ్, చేతి వృత్తుల 18రకాల వృత్తి నైపుణ్యం లో అర్హులైన వారికి, జివనజ్యోతి, ప్రధాని సురక్ష యోజన, పిల్లల సుకన్య పధకం, ఈ శ్రమ కార్డు, మత్యకారులకు కేంద్రం ఇచ్చే రాయితీలను వివరించారు. 2024పార్లమెంట్ ఎన్నికలలో మూడవ సారి ప్రధాని నరేంద్ర మోడిని, ఆశీర్వదించాలని వారిని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీర్రాజు, కారం చుక్కమ్మ, మడివి రాజమ్మ, కారం లాలమ్మ, కారం రంగమ్మ, కారం కన్నమ్మ, మడకం.దులయ్య తదితరులు పాల్గొన్నారు

## పేలిన సిలిండర్, ఫ్రిజ్.. ఎగిసిపడ్డ అగ్నికీలలు

**టీ మీడియా, ఫిబ్రవరి 11,రంగారెడ్డి:**



జిల్లా అబ్దుల్లాపూర్ మెంట్ మండలం అనాజ్‌పూర్‌లోని ఓ ఇంట్లో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. అనాజ్‌పూర్‌లోని ఓ భవనంలో గ్యాస్ సిలిండర్ పేలింది. ఆ తర్వాత మంటలు చెలరేగాయి. అయితే, ఇంట్లో ఉన్న ఫ్రిజ్ సైతం పేలిపోయింది. దీంతో ఒక్కసారిగా భవనంలో మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో భవనంలో వృద్ధురాలు ఉన్నది. ఆ వఅద్ధురాలు ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడింది. అయితే, ప్రమాదానికి సంబంధించి కారణాలు తెలియరాలేదు. షార్ట్ సర్క్యూట్ వల్లనే అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు.

## భారతరత్న" పివి నరసింహారావు విగ్రహానికి ఆవిష్కరణ కరువాయే



**టీ మీడియా, ఫిబ్రవరి 11, మధిర :**
మధిర పట్టణ మెయిన్ రోడ్డు, స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర మాజీ ప్రధాని, తెలుగు బిడ్డ, ఆర్థిక సంస్కరణల యుగకర్త, బహూ భాష కోవిదులు కీర్తిశేషులు" పాములపర్తి వెంకట నరసింహారావు మరణానంతరం కేంద్ర ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" ప్రకటించినది. మధిరలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎంఆర్ఓ ఆఫీస్ దగ్గర పీవీ నరసింహారావు గారి విగ్రహాన్ని ప్రతిష్టించి ఇప్పటివరకు ఆవిష్కరణకు నోచుకోలేదు. ఈ సందర్భంగా పట్టణ పుర ప్రజలు ఎంతో మంది గాంధేయ వాదులు స్వచ్ఛంద సంస్థలు వివిధ సంఘాలు ఇప్పటికైనా మహా నాయకుడి విగ్రహాన్ని ఆవిష్కరించవలసిందిగా కోరుచున్నారు.

## శివాలయము కమిటీ నియామకమునకు నోటిఫికేషన్ జారీ



**టి మీడియా, ఫిబ్రవరి 11, మేళ్ళ చెరువు :**
మేళ్లచెర్వు మండల కేంద్రంలో వేంచేసియున్న శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయమునకు రెనివేషన్ కమిటీ నియామకం చేయుటకు శ్రీయుత స్పెషల్ చీఫ్ సెక్రటరీ రెవెన్యూ ఎండోమెంట్స్-%××% దేవాదాయ ధర్మాదాయశాఖ హైదరాబాద్ వారి మెమో నెంబర్ 2311, ఫిబ్రవరి 9, 2024 ద్వారా నోటిఫికేషన్ జారీ చేసినారు. ఆసక్తి వున్న వారు పది (10) రోజులలోగా సహాయ కమీషనర్, దేవాదాయ శాఖ నల్లగొండ వారికి దరఖాస్తు చేసుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి తెలియజేశారు.

## మృతుని కుటుంబాని పరామర్శించిన చల్ల నారాయణ రెడ్డీ



**టీ మీడియా, ఫిబ్రవరి 11, మంథని :**
కాటారం మండలం దామెరకుంట గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి, దైర్యం చెప్పిన చల్ల నారాయణ రెడ్డి బాసాని తిరుపతి గారి కుమార్తె ఇటీవలే మరణించగా వారి కుటుంబ సభ్యులను. పరామర్శించి దైర్యం చెప్పడం జరిగింది.సంతోష్ శ్రీను గారి భార్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పడం జరిగింది.

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ హౌస్ అరెస్ట్



**టీ మీడియా, ఫిబ్రవరి 11, చింతూరు :**
విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్రం వలె వేతనాలు చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్లతో రేపు విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేయడానికి విద్యుత్ ప్రగుల్ కమిటీ పిలుపునిచ్చిన నేపథ్యంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ని విజయవాడ ధర్నాకి వెళ్లడానికి అనుమతి లేదని హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు. రాష్ట్ర ప్రభుత్వం చాలా దుర్మార్గంగా నియంతల వ్యవహరిస్తుందని, ఎన్నికల ఇచ్చిన హామీలు అమలు చేయమంటే పోలీసు వారితో నిర్బంధాలు ప్రయోగిస్తున్నదని దీనిని సిఐటియు జిల్లా కమిటీ నుండి పూర్తిగా ఖండిస్తున్నామని సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## సమాజాన్ని మేల్కొలిపిన మధుర గాయకుడు ఘంటసాల

### - సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్



**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :** తన గాత్రంతో సమాజాన్ని మేల్కొలిపిన గాయకుడు ఘంటసాల అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.ఆదివారం వనపర్తి కళాకారుల సమాఖ్య ఆధ్వర్యంలో మధుర గాయకుడు ఘంటసాల 50వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. దైవభక్తి దేశభక్తి ప్రేమ విరహ ఉత్సాహ పభోధాత్మకమైన పాటలతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన గాయకుడు ఘంటసాల అని వివరించారు.ఆనాడు ఆయన పాడిన పాటల్లో రాగం భావం మనసుకు హత్తకునేలా ఉండేవని గుర్తు చేశారు.ఈ తరం కళాకారులు ఆయన పాడిన పాటల్ని సాధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈనాటి కార్యక్రమంలో గాయకులు గంధం శరవంద, గంధం భాస్కర్, నందిమల్ల రాములు, మురళి శర్మ, బైరోజు చంద్ర శేఖర్, గోవింద్, రాజు, రాములు యాదవ్, బండారు శ్రీనివాస్,రామ్మోహన్ ఆచారి,ముమ్మల్ల రాములు, వెంకటేశ్వర్లు, మధు పాల్గొన్నారు.


## రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్కా రామస్వామి



**టి మీడియా, ఫిబ్రవరి 11, గోదావరిఖని:**
ఆల్ ఇండియా ఓబిసి పీపుల్స్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా మల్కా రామస్వామిని నియమించారు. శనివారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని కర్పూరి ఠాగూర్ ప్రాంగణంలో ఆలిండియా ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ బీసీ నాయకులు, ఉద్యమ రచయిత సింగిశెట్టి శ్రీనివాస్, అధ్యక్షులు చామకూర రాజు, ప్రధాన కార్యదర్శి కెవి గౌడ్, చేతులమీదుగా ఈ నియామక పత్రాన్ని అందజేశారని రామస్వామి తెలిపారు. తన నియామకానికి సహకరించినటువంటి నాయకులకు రామస్వామి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని కర్పూరి ఠాగూర్ ప్రాంగణంలో ఆల్ ఇండియా ఓబిసి పీపుల్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బిసి బడి పొలిటికల్ వర్క్ షాప్ నిర్వహించారు. బీసీలకు చట్టసభల్లో జరుగుతున్న రిజర్వేషన్ల విషయంలో బీసీ ఉద్యోగస్తులకు, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై మలిదశ పోరాటం చేయుటకు ఉస్మానియా విద్యార్థులు అలాగే ఇతర జిల్లాల నుండి వచ్చిన ప్రముఖులు ఇతర గ్రామాల నుంచి వచ్చిన బీసీలు హాజరైనారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ డి చిరంజీవిలు, కోరుట్ల ఎమ్మార్వో బీసీ ఉద్యోగస్తుల సంఘం ఇట్యాల వెంకట కిషన్, ఆల్ బీసీ ఉద్యోగస్తుల కన్వీనర్ శంకర్ రమేష్, అనగారిన బీసీ వర్గాలను చైతన్యం చేసే విధంగా రచనలు చేసే రచయిత సింగిశెట్టి శ్రీనివాస్, ఆల్ ఇండియా ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ అధ్యక్షులు చామకూర రాజు, ఆల్ ఇండియా పీపుల్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కెవి గౌడ్ ,ఇతర ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్, అందరూ పాల్గొని బీసీలకు జరుగుతున్న అన్యాయంపై స్వాతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు అయినా కూడా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ లేకపోవడంపై యూనివర్సిటీలో ఇప్పటికీ కూడా ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాల ని యామకంలో ఓ బీసీలకు తగిన ప్రాతినిధ్యం తగ్గడం అలాగే ఐఏఎస్, ఐపీఎస్ ఇతర నియామకాల్లో బీసీల ప్రాతినిధ్యం తగ్గుదాలపై బీసీలను చైతన్యం చేయుటకు ఆలిండియా ఓబీసీ పీపుల్స్ ఫెడరేషన్ పనిచేస్తుందని తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలి

### - ఐఎఫ్టియు, పిఎస్ సిడబ్ల్యూయూ నాయకులు



**టీ మీడియా, ఫిబ్రవరి 11, గోదావరిఖని:** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని కోరుతూ ఆదివారం ఐఎఫ్టియు, పిఎస్ సిడబ్ల్యూయూ నాయకులు హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణిలో పనిచేస్తున్న సుమారు 30 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు చాలీచాలని వేతనాలతో అరకురా సౌకర్యాలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వస్తే తమ జీతాలు పెరుగుతాయని, తమ బతుకులు బాగుపడతాయని తమను పర్మనెంట్ చేస్తారని, ఆశించిన సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు టిఆర్ఎస్ ప్రభుత్వం ముండి చేయి చూపిందని పేర్కొన్నారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నైన సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించాలని గత 18 రోజుల సమ్మెలో పాల్గొని నష్టపోయిన కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర నిరాశ నిస్పృహల్లో ఉన్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను గుర్తించాలని వారికి వేతనాల పెంపు చేయాలని కోల్ ఇండియాలో అమలు జరుగుతున్న వేతనాలని ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రేవంత్ రెడ్డిని కి సమర్పించిన వినతిపత్రంలో కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పి ఎస్ సి డబ్ల్యూ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి తదితరులు ఉన్నారు.

# శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసుపై ఏసీబీ ముమ్మర దర్యాప్తు

- సెల్‌ఫోన్ల డేటాను వడపోసే పనిలో అధికారులు



**టి మీడియా, ఫిబ్రవరి 11, హైదరాబాద్:**
హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తుల వ్యవహారంపై ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) లోతుగా దర్యాప్తు చేస్తోంది. కస్టడీ విచారణ సమయంలో ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి పేరును శివబాలకృష్ణ చెప్పడంతో.. అతణ్నీ విచారించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. న్యాయ సలహాతో నోటీసులు జారీ చేసి విచారించడానికి సిద్ధమవుతోంది.ఐఏఎస్ అధికారి ఆదేశాల మేరకు అనుమతులు జారీ చేసి రూ.కోట్లను శివబాలకృష్ణ గడించినట్లు సమాచారం. ఇదే విషయాన్ని విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. పలు స్థిరాస్తి సంస్థలకు అనుమతులు మంజూరు చేసినందుకు లభించిన సొమ్ములో ఆయన వాటాను తానే స్వయంగా తీసుకెళ్లి అప్పగించినట్లు నేరాంగీకార వాంగ్మూలంలో బహిర్గతం చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే వారి మధ్య వాట్సప్ సంభాషణలు జరిగాయని, అక్రమార్జనను ఆస్తులుగా మార్చుకునేందుకు బినామీలతోనూ సంభాషించినట్లు చెబుతున్నారు.భూములు కొని రిజిస్ట్రేషన్ చేసిన సమయంలో బినామీలు అక్కడే ఉన్నట్లు నిరూపించాల్సిన అవసరం ఏసీబీ ముందుంది. అలాగే ఐఏఎస్ అధికారికి వాటాల సొమ్మును శివబాలకృష్ణ స్వయంగా ముట్టజెప్పిన సమయంలోనూ ఇద్దరూ ఒకే చోట ఉన్నట్లు తేల్చాల్సి ఉంది. సెల్‌ఫోన్ల డేటాను వడపోసే పనిలో అధికారులు నిమగమయ్యారు. ఈ మేరకు కేసును ప్రాసిక్యూషన్ చేసేందుకు ప్రభుత్వ అనుమతులను అధికారులు తీసుకోనున్నారు. స్వాధీనం చేసుకున్న చరవాణులు, ల్యాప్‌టాప్‌లను విశ్లేషిస్తున్న అధికారులు.. 161 నోటీసులు ఇచ్చి వివరాలు సేకరించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

## బిసి నాయకులు శాంతి కుమార్ కి ఎంపీ టికెట్ కేటాయించాలి

- ఓబీసీ డెవలప్మెంట్ ఫారం అధ్యక్షులు కోట్ల కిషోర్




**టీ మీడియా, ఫిబ్రవరి 11, వనపర్తి బ్యూరో :**
బిసి నాయకులు శాంతి కుమార్ కి ఎంపీ టికెట్ కేటాయించాలి, అదేవిధంగా బీ అర్ ఏస్, కాంగ్రెస్ కి కూడ బిసి ఎంపీ టికెట్స్ కేటాయించాలని తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంలో ఓబీసీ డెవలప్మెంట్ ఫారం అధ్యక్షులు కోట్ల కిషోర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసే దిశగా సంబంద వర్గాలు తమ ప్రయాత్నాలని తెలంగాణ రాష్ట్రం కోసం ఓబీసీ లు తమ విలువైన సమయాన్ని, కాలనీ త్యాగం చేశారు, తెలంగాణా రాష్ట్ర సాధనలో ఓబీసీ ల పాత్ర ఎంతో కీలక పాత్ర వహించింది, జనాభాలో జనాభ దామాషా ప్రకారం 70% శాతం బిసిలు ఉన్నప్పటికి మా ఆత్మ గౌరవం మా రాజ్యాధికారం అనే ఒకేఒక సంకల్పంతో ఒకే ఒక యేజెండతో జెండతో మేమేతిన పిడికిలిని దించబోమని చట్ట సభలో ముందుకు పోయే సందర్భాని తీసుకొస్తామని తెలియజేస్తున్నా, గత అసెంబ్లీలో దేశానికి దశాబ్దాల వారీగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈనాటి వరకు రాజ్యాధికారం వీరబోజ్యం అనే విధంగా బలమునోడిదే రాజ్యం ఆర్దికంగా బలపడినోడిదే రాజ్యం అనే విధంగా ఈనాటి వరకు కూడా అదే పాలన నడుస్తుంది బిసిలు దశాబ్దాల నుండి రాజ్యాధికారం కొసం పల్లకీలు మోయాడమే తప్ప పల్లకి ఎక్కే దిశగా బిసిలు ప్రయత్నాన్ని కొని సామాజిక వర్గాలు వొమ్ము చేస్తా ఉన్నాయి, 10% శాతం ఉన్న కొని సామాజిక వర్గాలు మాత్రమే రాజ్యాధికారాన్ని చేదకించుకుంటునాయి, రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో మా బిసిల ఆత్మ గౌరవాన్ని ఐక్యతను నిలబెట్టుకునే విధంగా ముందుకూ వెళ్తాం అని తెలియజేస్తున్నాం, రాబోయే ఎంపీ ఎలక్షన్లలో బి అర్ ఏస్ పార్టీ, బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులకు మాత్రమే టికెట్ ఇవ్వాలని ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఓబీసీ డోవెలెప్ మెంట్ పోరం అధ్యక్షులు కోట్ల కిషోర్, యువత అధ్యక్షులు టంకరి శివప్రసాద్ యాదవ్, ఓబీసీ నాయకులు కాగితాల మధు, సబ్ది శివకుమార్, బోయ విజయ్, శివరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సెలవు ప్రకటించడం గిరిజన జాతి హర్షించదగ్గ విషయం

- సైదులు నాయక్



**టి మీడియా, ఫిబ్రవరి 11, హుజూర్ నగర్ :**
నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ తేజవత్ సైదులు నాయక్ మాట్లాడుతూ.. గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి ( ఫిబ్రవరి 15 )రోజున ప్రభుత్వ సెలవు ప్రకటించడం గిరిజనుల జాతి హర్షించదగ్గ విషయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ తేజావత్ సైదులు నాయక్ అన్నారు. ఈసందర్భంగా సిఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు గిరిజనులను కేవలం ఓట్ బ్యాంకు గానే చూశాయని పార్టీల అతీతంగా చేసేటువంటి శ్రీశ్రీశ్రీ సంత్ సేవలాల్ జయంతిని కూడా బిఆర్ఎస్ పార్టీ పండుగగా ఏకపక్షంగా చేసి గిరిజన జాతిని అవమానించిన సందర్భం చాలానే ఉన్నాయని, ఇంత జరుగుతున్న ఆ పార్టీలో గిరిజనులందరూ ఓ గొర్రెలు లెక్క పనిచేశారే గాని గిరిజన జాతికి ద్రోహం జరుగుతుందని ఏ ఒక్కరు తిరిగి గత పాలకులను అడిగిన పాపాన పోలేదని అన్నారు. రాబోయే ఈ వారం వ్యవధిలో అధికారికంగా జరిగే శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కుల పెద్దల సలహా సూచనలు, సహకారంతో హుజూర్నగర్ నియోజకవర్గ గిరిజన జాతి ఒకే వేదికను పంచే విధంగా పార్టీలకతీతంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పండుగను సెలవు దినంగా ప్రకటించేందుకు తమ నియోజకవర్గంలో గిరిజనులందర్నీ దృష్టిలో పెట్టుకొని పదేపదే సీఎం రేవంత్ దృష్టికి తీసుకువెళ్లి సెలవుదినంగా ప్రకటన చేసేంతవరకు కృషిచేసిన లిఉత్తమ్ కుమార్ రెడ్డి ,ఉత్తమ్ పద్మావతి దంపతులకు యావత్ తెలంగాణ రాష్ట్ర గిరిజన ప్రజలందరూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తేజావత్ రవి నాయక్, లకావత్ సైదులు, బానోతు భాస్కర్, బానోతు వెంకటేశ్వర్లు, పద్మబాయి, బానోత్ రాముడు, బానోత్ శివ నాయక్, ఎంపీటీసీ రవి నాయక్, సర్పంచ్ కృష్ణా నాయక్, ఎస్టి సెల్ అధ్యక్షులు శ్రీను నాయక్, సౌమ్య నాయక్ డాక్టర్ నాగు నాయక్ బానోతు వినయ్ నాయక్ తేజావత్ బాలకృష్ణ నాయక్ తదితరులు అందరు పాల్గొన్నారు.

## మేడారం జాతర ట్రస్ట్ బోర్డు నియామకం

- అధ్యక్షులుగా అర్రెం లచ్చు పటేల్



**టి మీడియా, ఫిబ్రవరి 11,తాడ్వాయి :**
రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగే గిరిజనుల ఆరాధ్యదైవం సమ్మక్క, సారలమ్మ జాతరకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెలలో (ఫిబ్రవరి) జరిగే జాతర ఏర్పాట్లను పర్యవేక్షించడానికి మేడారం జాతర ట్రస్ట్ బోర్డు కమిటీ మెంబర్లను నియమించింది. 14మందితో కూడిన కమిటీని నియమిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మేడారం ట్రస్ట్ బోర్డ్ ఉత్సవ కమిటీ చైర్మెన్ గా అర్రెం లచ్చు పటేల్, సభ్యులుగా మిల్కూరి ఐలయ్య, కోడి గోపాల్, గంగెర్ల రాజరత్నం, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, యాప అశోక్, పోరిక నారాయణ సింగ్, ముంజాల బిక్షపతి గౌడ్, సుంచ హైమావతి, చామర్తి కిషోర్, కోరం అబ్బయ్య, ఆలం శశిధర్, వద్దిరాజు రవిచంద్ర, అంకం కృష్ణస్వామి, ఎక్సాఫిషియో మెంబర్ గా సిద్దబోయిన జగ్గారావు లను నియమించింది.ఈ నెల ఫిబ్రవరి గురువారం 15వ తారీకు రోజున దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, స్థానిక మంత్రి డాక్టర్ సీతక్క ల సమక్షంలో ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## యాదాద్రి కొండపైకి ఆటోలు వెళ్లిన విప్ బీర్ల ఐలయ్య



**టీ మీడియా, ఫిబ్రవరి 11,యాదగిరిగుట్ట :**
ఒక ప్రజా ప్రతినిధి, అధికార పార్టీ ఎమ్మెల్యే ఆటో డ్రైవర్‌గా మారిపోయారు. అది కూడా ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం, ప్రపంచ పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కొండపైకి రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆటో నడిపారు. యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర, యాదాద్రి ఆలయ ఈవో రామకృష్ణారావులను ఆటోలో ఎక్కించుకుని మరీ కొండపైకి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఎందుకు ఆటో నడిపాడు? ఆటోలో వారిని ఎందుకు తీసుకెళ్లాడు..? తెలుసు కోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని తెలంగాణ ప్రజలు ఇలవేల్పుగా భావిస్తుంటారు. గత ప్రభుత్వం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దింది. అప్పటి నుంచి స్వామి వారి దర్శనం కోసం భక్తుల తాకిడి ఎక్కువైంది. దీంతో కొండపై వాహనాల రద్దీ, పర్యావరణ చర్యల్లో భాగంగా రెండేళ్లుగా స్వామి వారి కొండపైకి ఆటోలను అధికారులు నిషేధించారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది. కొన్ని ప్రత్యేకించి వాహనాలను మాత్రమే కొండపైకి అనుమతించారు.దీంతో యాదగిరిగుట్టలో ఆటో డ్రైవర్లు ఉపాధి కోల్పోయారు. ఆటో డ్రైవర్లు ఎన్నో ఆందోళనలు చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే ఆటోలను కొండపైకి అనుమతిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. హామీని నిలబెట్టుకునే క్రమంలోనే యాదగిరిగుట్ట కొండపైకి ఆటోలను స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జెండా ఊపి ప్రారంభించారు. అంతేకాదు తానే స్వయంగా ఆటో డ్రైవర్‌గా మారి యాదాద్రి డిసిపి రాజేష్ చంద్ర, ఆలయ ఈవో రామకృష్ణారావులను ఆటోలో ఎక్కించుకుని కొండపైకి తీసుకువెళ్లారు. యాదాద్రి కొండపై మెరుగైన వసతి సౌకర్యాలు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఐలయ్య చెప్పారు.

యాదాద్రి టెంపుల్ అభివృద్ధి పేరుతో వెయ్యికి పైగా కుటుంబాలను రోడ్డున పడేశారని ప్రభుత్వ విప్ అయిలయ్య అన్నారు. నాలుగేళ్లుగా ఆటోలకు అనుమతి ఇవ్వకపోవడంతో ఉపాధి కోల్పోయారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం యాదాద్రి కొండపైకి ఆటోలకు అనుమతించామని తెలిపారు. త్వరలోనే కొండపై దుకాణాలు కోల్పోయిన వాళ్లకూ న్యాయం చేస్తామని అయిలయ్య హామీ ఇచ్చారు.

ఇదిలావుంటే, యాదగిరిగుట్ట ప్రధానాలయం రీ ఓపెన్ సందర్భంగా గత ప్రభుత్వం.. 2022 మార్చి 28న కొండపైకి ఆటోలను నిషేధించింది. దీంతో ఆటో డ్రైవర్లు రిలే నిరాహార దీక్షలకు దిగారు. ఘాట్ రోడ్డు సమీపంలో యాదరుషి విగ్రహం వద్ద దాదాపుగా 20 నెలల పాటు దీక్షలు కొనసాగించారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పోలీసుల సూచన మేరకు 2023 నవంబర్‌లో దీక్షలు విరమించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడంతో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆటో డ్రైవర్లు, ఆలయ ఉద్యోగులు, పోలీసులతో పలు దఫాలుగా చర్చలు జరిపారు. సాధ్యాసాధ్యాలపై అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఫిబ్రవరి 11 నుంచి కొండపైకి ఆటోలను అనుమతిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఆటో డ్రైవర్ల రెండు సంవత్సరాల సుధీర్ఘ నిరీక్షణకు తెరపడింది.



## 6వ స్టేట్ లెవెల్ చోటో ఖాన్ కరాటే ఛాంపియన్షిప్ 2024

**టీ మీడియా, ఫిబ్రవరి 11,ఖమ్మం :** ములుగు జిల్లాలోని ఏటూరు నాగారంలో గిరిజన భవనం ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డిపార్ట్మెంట్ ఏజెన్సీ భవనంలో కరాటే పోటీలు జరిగినవి రామకృష్ణ మాస్టర్ సెల్ఫ్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ రోటరీ నగర్ విజయ డైరీ ప్రాంగణంలోని పిల్లలు పాల్గొని బంగారు పతకాలు సాధించారు శ్రీ లోకేష్ అభినయశ్రీ అభినయశ్రీ హిందూ కీర్తన వరుణ్ దీపక్ చరణ్ ధనుష్ శరణ్య సఫీ శేరీనా శ్రీజ పాల్గొన్నారు మాస్టర్స్ గఫూర్ సార్ అజార్ సార్ వీరన్న పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో రైతు మృతి



**టీ మీడియా, ఫిబ్రవరి 11, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగపూర్ గ్రామంలో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. ఎస్ఐ తిరుపతి రెడ్డి కథనం మేరకు. గ్రామానికి చెందిన దొడ్డి నిరంజన్ ( 56 ) అనే రైతు తన పంట పొలంలో మొక్క చేనుకు నీళ్లు పెట్టేందుకు కరెంట్ మోటర్ వేసే క్రమంలో షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. ఉదయం తండ్రి ఇంటికి రాకపోవడంతో కొడుకు వెంకటేష్ పొలం దగ్గరకు వెళ్లి చూస్తే, తన తండ్రి మృతి చెంది ఉన్నాడని, కొడుకు ఫిర్యాదు చేయడంతో మృతి దేహాన్ని రేవల్లి ఆసుపత్రి కి పోస్టుమార్టం కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారని ఎస్ఐ తిరుపతి రెడ్డి తెలిపారు.

## స్వర్గీయ పెగడపల్లి కమల 13వ వర్ధంతి


### - ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్లో అల్పాహార వితరణ



**టి మీడియా, ఫిబ్రవరి 11, గోదావరిఖని :** ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ లో పెగడపల్లి రమేష్ ఆనందవతి మనుమలు వివేక్ విశ్వాన్ సుదీత్ సోహన్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు స్వర్గీయ పెగడపల్లి కమల 13వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు ఆదివారం ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్ లో వందమంది పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమాల్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కుమారులు పెగడపల్లి శ్రీనివాస్,ధనలక్ష్మి, పెగడపల్లి శంకర్, సునీత, పెగడపల్లి లక్ష్మణ్, సంగీత, పెగడపల్లి సతీష్ వనజ, కూతురు బుడిద రాజేశ్వరి, రాజయ్య, మనుమలు, మనవరాలు, బంధుమిత్రులు, తూమ్ పద్మ,నరసింహారెడ్డి, మెరుగు లింగయ్య, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిస్ట్ రఘు సేవలు మరవలేనివి

### మరణం తీరని లోటు... -కామనురు శ్రీనివాసులురెడ్డి



**టి మీడియా, ఫిబ్రవరి 11,కడప :**నగరంలో ప్రముఖ ఆర్టిస్ట్ రఘు భౌతిక గాయం సందర్శించి పుష్పగుచ్ఛాలు అర్పించి నివాళులు అర్పించారు సిఐటియు జిల్లా అధ్యక్షులు కామనూరు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ నాకు గత 30 సంవత్సరాల నుంచి మంచి స్నేహితుడుగా ఉద్యమాలలో కార్యక్రమాలు ఏ విధంగా ఉండాలి అని సలహాలు సూచనలు ఇస్తూ ఉండేవారు ఆయన మరణించడం చాలా బాధాకరం రఘు వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలలో చురుగ్గా చురుగ్గా పనిచేస్తూ ఏ వామపక్ష మహాసభలు గానీ ప్రచారాలు కోసం గోడ రాతల్లో తను తన శిష్యబృందంతో అద్భుతంగా రాసి మహాసభ లెక్క ప్రాధాన్యతను బొమ్మల ద్వారా తెలిపేవారు అటువంటివారు మరణించడం వామపక్షాలకి ముఖ్యంగా సిపిఎం పార్టీకి కులవివేక్షిత వ్యతిరేక పోరాట సంఘానికి చాలా నష్టమని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వామపక్ష ప్రజాతంత్ర వాదులు భాస్కర్ మల్లికార్జున రాజా వెంగల్ రెడ్డి, ఆనందు రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అయోధ్యలో దొంగలు

### 60 మంగళ సూత్రాల చోరీ



**టి మీడియా, ఫిబ్రవరి 11,అయోధ్య :** అయోధ్యలో పర్యాటకుల రద్దీని అవకాశంగా తీసుకుంటూ దొంగలు రెచ్చిపోతున్నారు. భక్తుల నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను ఎత్తుకెళుతున్నారు. కరీంనగర్‌కు చెందిన కొందరు భక్తులు ఇటీవల రామ్ లల్లాను దర్శించుకునేందుకు అయోధ్యకు వెళ్లగా వారిలోని ఓ మహిళ వద్ద బంగారాన్ని దొంగలు చోరీ చేశారు. దీంతో, బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకూ 60 మంది మహిళల మంగళ సూత్రాలు చోరీకి గురైనట్టు అక్కడి పోలీసులు చెబుతున్నారు. రామమందిర ప్రారంభోత్సవం తరువాత భద్రత ఏర్పాట్లు కాస్తంత సడలించడంతో దొంగలు రెచ్చిపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్కడి పలు ప్రాంతాల్లో సీసీకెమెరాలు కూడా తొలగించడం దొంగలకు అవకాశంగా మారినట్టు తెలుస్తోంది.